www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 25 డిసెంబర్ 2022

5

తూర్పుగోదావరి



రైతుల ఖాతాలకు రూ.152.68 కోట్ల జమ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో శనివారం రోజున 1068.480 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, ఇప్పటి వరకు 38,241 మంది రైతుల నుంచి 2,12,498.120 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశామని జెసి ఎన్.తేజ్ భరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 100శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిన మండలాల్లో రెండు, మూడు రోజుల్లో ఆర్‌బికెల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేస్తామన్నారు. మండల మొత్తంలో రెండు, మూడు చోట్ల మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఉంటాయన్నారు. దీన్ని రైతులు దృష్టిలో పెట్టుకుని డిసెంబర్ 31 లోగా అమ్ముకోవాలన్నారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాలలోకి రూ.152.68 కోట్ల ధాన్యం సొమ్మును జమ చేశామన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కార్యాలయం కంట్రోల్ రూమ్ నెంబర్లు 8309487151, 08832940788ను సంప్రదించాలన్నారు.

తూతూమంత్రంగా తుంపర సేద్యం

బిందు సేద్యాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం

పరికరాల ధర పెంపు... సబ్సిడీ తగ్గింపు

ప్రభుత్వ తీరుపై అన్నదాతల అసహనం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వానికి తుంపర సేద్యంపై చిత్తశుద్ధి కరువైందని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రైతుల దరఖాస్తులకు, ప్రభుత్వ మంజూరుకు పొంతన లేకపోవడం ప్రస్తుత పరిస్థితిని దర్పణం పడుతోంది. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఎట్టకేలకు ఈ సంవత్సరం జూన్‌లో తుంపర సేద్యానికి కార్యాచరణ ప్రారంభించింది. జిల్లాలో 3800 హెక్టార్ల లక్ష్యం కేటాయించారు. ఈ నేపథ్యంలో నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, రంగంపేట, రాజానగరం, బిక్కవోలు మండలాల్లో 3,600 మంది రైతులు 11,500 ఎకరాల్లో అవకాశం కల్పించాలని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వం తాజాగా కేవలం 1,200 మంది రైతులకు 3,625 ఎకరాలకు మాత్రమే మంజూరు ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం చేసిన మోసపూరిత ప్రకటనలు నమ్మి పెద్ద సంఖ్యలో రైతాంగం బిందు, తుంపర సేద్యం పరికరాలపై గంపెడాశలు పెట్టుకుంది. అయితే ఆచరణలోకి వచ్చేసరికి మళ్లీ ఎప్పటిలాగే నిబంధనల కత్తి దూసి అన్యాయం చేస్తుండటంతో రైతులు ఉసూరుమంటున్నారు. గతంలో హెక్టారుకు పరికరాల ధర రూ.22 వేలు ఉండగా ప్రస్తుతం ప్రభుత్వం వాటి ధర రూ.75 వేలు చేసింది. అలాగే వంద శాతం సబ్సిడీ ఉండగా 90 శాతానికి కుదించింది. ధర పెంచడం, సబ్సిడీ తగ్గించడంతో భారం పడుతోంది. దీంతో ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తమవుతోంది.



గత రెండేళ్లుగా మొండి చేయి

అడుగంటిపోతున్న భూగర్భ జలాలను వృథా కాకుండా కాపాడుకోవడమే లక్ష్యంగా సూక్ష్మ సేద్యం ప్రోత్సహించాలని తుంపర సేద్యం ప్రధాన ఉద్దేశం. ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకుని అతి తక్కువ నీటితో మెరుగైన ఫలితాలు రాబట్టడమే బిందు, తుంపర సేద్యం లక్ష్యం. దాదాపు రెండేళ్ల పైనుంచే ప్రభుత్వం సూక్ష్మ సేద్యాన్ని పడకేయించింది. గతేడాది జూలై 7న సబ్సిడీ వివరాలతో పాటు పెద్ద ఎత్తున డ్రిప్ పరికరాలను రైతులకు రాయితీపై అందించబోతున్నామని ఘనంగా ప్రకటించింది. ఆ ఖరీఫ్‌లోనే పరికరాలు అందుతాయని రైతులు ఆశతో ఎదురుచూశారు. అయితే తీరా వాయిదాల పర్వం నడిచి ఎట్టకేలకు ఈ ఏడాది జూన్ నుంచి పథకం అమలుకు అడుగులు పడ్డాయి. తమ ఎదురు చూపులకు తెర పడిందన్న ఆనందంలో సూక్ష్మ సేద్యం రైతులు ఆనందపడ్డారు. అయితే ప్రభుత్వ ఆచరణ దీనికి భిన్నంగా ఉంది. 3,600 మంది దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా కేవలం మూడో వంతు 1,200 మందికి మాత్రమే మంజూరైంది.

రైతులపై అదనపు భారం

మొత్తం యూనిట్ వ్యయంలో రైతులు 10 శాతం భరించాల్సి ఉండగా 33 శాతం కేంద్రం, మిగిలినది రాష్ట్ర ప్రభుత్వం రాయితీ రూపంలో అందిస్తోంది. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం రాయితీ అందించగా ఈసారి ఆ మొత్తాన్ని 90 శాతానికి కుదించారు. రెండు నుంచి నాలుగు హెక్టార్లలోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీని గతంలో అందించేవారు. దానిని కూడా ప్రస్తుత ప్రభుత్వం 70 శాతానికి పరిమితం చేసింది. కొత్తగా రైతులే టిడిఎస్, జిఎస్‌టి రూపంలో 4 శాతం భరించాల్సిన షరతు పెట్టినట్టు సమాచారం. చేసే అరకొర సాయానికి తోడు ఈ టిడిఎస్, జిఎస్‌టి భారం రైతులకు అదనం కానుంది. సంబంధిత యంత్రాంగం మాత్రం రైతులు పరిశీలించి చెల్లిస్తే సరిపోతుందని, పన్నుల భారం కంపెనీలే భరిస్తాయని చెబుతున్నప్పటికీ దానిపై స్పష్టత రావాల్సి ఉంది. జిల్లాలో సూక్ష్మ సేద్యానికి సంబంధించి పరికరాలను అమర్చడానికి గతంలో కొన్ని కంపెనీలు ఒప్పందం చేసుకున్నాయి. ఈ కంపెనీలు రైతుల పంట చేలల్లో పరికరాలను కూడా అందించాయి. అయితే వీటికి సంబంధించి బకాయిలు ప్రభుత్వం చెల్లించనట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ముందుకొచ్చిన సంస్థలు సైతం పాత బకాయిలను వసూలు చేసుకునేందుకే ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయన్న విమర్శలు కూడా ఉన్నాయి.



సిఐటియు నూతన కార్యవర్గం

సిఐటియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సుందరబాబు, రాజులోవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సిఐటియు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. 60 మంది, జిల్లా ఆఫీసుబేరర్స్ 17మందితో ఎన్నికైంది. ఈ నెల 22, 23, తేదీల్లో రాజమహేంద్రవరం విక్రమ్‌హాల్లో సిఐటియు జిల్లా 11వ మహాసభ జరిగింది. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షునిగా ఎం.సుందరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.రాజులోవ, కోశాధికారిగా కెఎస్‌వి.రామచంద్రరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్.ఎస్.మూర్తి, టి.అరుణ్, సి.హెచ్.మాణిక్యంబ, కె.అన్నామణి, కె.రామకృష్ణ, పి.తులసి, ఎం.వెంకటలక్ష్మి, కార్యదర్శులుగా కె.బేబి రాణి, ఎస్.భగత్, బి.పూర్ణిమరాజు, కె.పోశమ్మ, ఎస్‌జియుడి.కృష్ణ, టికె.వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులుగా భాగ్యలక్ష్మి, నరసింహమూర్తి, భద్రం, బి.పవన్, సిస్ట్.వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, ఎస్.మాచారావు, సి.హెచ్.మోహనరావు, ఎం.వెంకటరమణ, ఎస్.కె.రెహ్మాన్, ఎన్.మహేష్, రామారావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఎం.సుందర్‌బాబు
అధ్యక్షులు



బి.రాజులోవ
ప్రధాన కార్యదర్శి

తీర్మాణాలు ఇవీ..

మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. లేబర్ కోడ్లు రద్దు చేయాలి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి, విశాఖ ఉక్కు అమ్మకం ఆపాలి, సొంత గనులు ఇవ్వాలి, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, స్కీం వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని తీర్మానించారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి, బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే విధానం ఆపాలి, పెండింగ్ క్లైములను పరిష్కరించాలి, ఇసుక కొరత లేకుండా చర్యలు చేపట్టాలి, స్కీం వర్కర్లపై రాజకీయ అధికార వేధింపులు ఆపాలి, ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలి, ప్రభుత్వ రంగపరిశ్రమల ప్రయివేటీకరణను ఆపాలి, సచివాలయ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి, వేధింపులు ఆపాలని మహాసభ నిర్ణయించింది. విఆర్‌ఎలపై పని ఒత్తిడి తగ్గించాలని, వాలంటీర్లకు రూ.12వేల వేతనం ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రైవేట్ హాస్పిటల్ సిబ్బందికి ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, వేతనాలు పెంచాలని నిర్ణయించారు. డ్వాక్రా యానిమేటర్లు, మెప్మాల తొలగింపులు ఆపాలి, సమస్యలు పరిష్కరించాలి, ప్రైవేటు స్కూల్ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలి, మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపులు ఆపాలి, పెండింగ్ వేతనాలు, బిల్లులు స్కూల్ ఇవ్వాలని పేర్కొంది. స్వీపర్లకు కనీస వేతనం అమలు చేయాలని, పెట్రో, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయరాదు, షాపింగ్ మాల్స్, మార్ట్స్‌లో పనిచేసే కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, కార్మిక చట్టాలు అమలు చేయాలి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని ప్రభుత్వం ఆదుకోవాలని మహాసభ తీర్మానించింది.

అంపశయ్యపై మాతృభాషా బోధన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నేటి తెలుగు భాషా బోధన విధానంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి, ప్రస్తుతం మాతృ భాషా బోధన క్షీణస్థితిలో అంపశయ్యపై కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ అన్నారు. విజయవాడల్లో జరిగిన 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో తెలుగు బోధనా సదస్సులో ఆయన విశిష్ట ఉపన్యాసం చేశారు. విద్యార్థుల బతుకులతో చెలగాటం ఆడుతున్న పాలనా విధానాలు, సరికొత్త విద్యా విధానాలు అయోమయ స్థితిని కలిగిస్తున్నాయన్నారు. అనేక అనుమానాలకు, సరికొత్త ఉద్యమాలకు దారితీస్తునాయన్నాయన్నారు. విద్యార్థుల పాలిట శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్రాలు క్షణానికో చట్టం తెస్తూ విద్యార్థులను, ప్రజలను తికమకలతో మభ్య పెడుతున్నాయన్నారు. జాతీయ నూతన విద్యా విధానంలో పలు లోపాలున్నాయన్నారు. వాటిలో ప్రతిభ కలిగిన మేధావుల ఆలోచనలు కాకుండా కాషాయీకరణ విధానాలు ఉన్నాయన్నారు. లౌకిక తత్వానికి భిన్నమైన పాఠ్యాంశాలను బోధిస్తున్నారన్నారు. చరిత్రను విస్మరించి హిందుత్వ భావజాల ప్రోత్సాక పాఠ్యాంశాలు పెరుగుతున్నాయన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అమలౌతున్న కుహనా విద్యావిధానాలను దుయ్యబట్టారు. విద్యలోకి కుల, మత, ప్రాంతీయ భావజాల విధానాలు నిర్మూలించాలన్నారు. ఉపాధి అవకాశమైన కొత్త కోర్స్ ప్రారంభించాలన్నారు. ప్రజల భాషతో పాటు ప్రపంచీకరణ భాష విద్యార్థులు నేర్చుకోవాలి అని అన్నారు.



సభలో మాట్లాడుతున్న తరపట్ల సత్యనారాయణ

జిల్లా ప్రజలకు కలెక్టర్ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినం నేపథ్యంలో ఆయన బోధించిన ప్రేమ, కరుణ, మానవత దృక్పథం నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కడియం

కడియానికి చెందిన వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైసిపి రూరల్ కో-ఆర్డినేటర్ చందన్‌నాగేశ్వర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ ఆరేళ్లుగా సురేష్ పుట్టినరోజున ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజమహేంద్రవరం కిమ్స్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం సురేష్, పట్టాభి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, కడియం మండలం అధ్యక్షులు జేగురుపాడు, సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, మండల బూత్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, జేగురుపాడు ఎంపిటిసి ఆకుల సుధాకర్, గుత్తుల వాసు, చిరుకూరి రామకృష్ణ, పూడి వీరబ్రహ్మం, నాగిరెడ్డి మోహన్, బైవరపు నాగేశ్వరరావు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే హైరిస్క్ డెలివరీలు

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే హైరిస్క్ డెలివరీలు చేసి మాతా, శిశు మరణాలు తగ్గించేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నామని డిసిహెచ్‌ఎస్ ఎం.సనత్‌కుమారి తెలిపారు. శనివారం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఆసుపత్రిలో సమస్యలు, మెరుగైన వైద్య సేవలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలు జరిగేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. గోపాలపురం సిహెచ్‌సి పరిధిలో ఆరు పిహెచ్‌సిలు ఉన్నాయన్నారు. హై రిస్క్ డెలివరీల కోసం గోపాలపురం సిహెచ్‌సిలో ఐదు బెడ్లను ఏర్పాటు చేసి అన్ని వసతులూ కల్పించామన్నారు. ఒమిక్రాన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని ముందస్తు చర్యలూ తీసుకుంటున్నామనానరు. అన్ని రకాల టెస్టింగ్ కిట్లను, వ్యాక్సిన్‌లు, మాస్కులు, ఆక్సిజన్ సిలిండర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అందరికీ వ్యాక్సిన్ వేశామన్నారు. వేసుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే సిహెచ్‌లో ఆక్సిజన్ బెడ్‌లను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ కరోనా నిబంధనలను పాటించాలన్నారు. అనంతరం వార్డులో డెలివరీ జరిగిన తల్లి బిడ్డలను పరీక్షించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిసిహెచ్‌ఎస్ సనత్‌కుమారి

ప్రమాదంపై స్పందించిన కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ : కలెక్టరేట్‌లో విధులు ముగించుకుని రాత్రి 8.20 సమయంలో క్యాంపు కార్యాలయంకు చేరుతున్న కలెక్టర్ మాధవీలత మార్గ మధ్యలో ఆటో బోల్తా పడిన ఘటనను చూసి తక్షణం స్పందించారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఆటోలో డ్రైవర్ ఒక్కరే ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆటో డ్రైవర్ వేమగిరికి చెందిన బి.శ్రీనివాస్‌గా గుర్తించారు. సంఘటన నేపథ్యంలో కలెక్టర్ 108 అంబులెన్స్‌కి ఫోను చేయడమే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రి అధికారులతో మాట్లాడి తక్షణ వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. సామాజిక బాధ్యతగా కలెక్టర్ స్పందనకు పలువురు అభినందనలు తెలిపారు.

44 పంచాయతీల్లో తుదిదశకు రీసర్వే

రాజమహేంద్రవరం సిటీ : జిల్లాలో ప్రస్తుతం 44 గ్రామ పంచాయతీల్లో రీ సర్వే ప్రక్రియ తుది దశకు చేరుకుందని జెసి ఎన్.తేజ్‌భరత్ పేర్కొన్నారు. శనివారంకలెక్టరేట్ నుంచి డివిజన్, మండల అధికారులతో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో 44 గ్రామ పంచాయతీల్లో రీ సర్వే పనులకు సంబంధించి 13 నోటిఫికేషన్, ఆర్ఓఆర్ ప్రచురణ పూర్తి అయ్యిందన్నారు. ఇందులో భాగంగా కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయని, వాటికి అనుగుణంగా తార్కిక ముగింపు ఇవ్వడంపై తగిన విధంగా నివేదిక ఇవ్వడం ముఖ్యమన్నారు. వీటిలో అనపర్తి మండలం లో 9 గ్రామాలు, కడియంలో2, గోకవరంలో 1, బిక్కవోలులో13, రంగంపేటలో 1, రాజమహేంద్రవరంలో 2, రాజానగరంలో 4, నిడదవోలులో 1, పెరవలిలో 1 ఉన్నాయని అన్నారు. ఈ సర్వే అనుభవంతో తదుపరి రీ సర్వే పనులు మరింత సమర్థవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు తదితరులున్నారు.

ఘనంగా క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శనివారం పలుచోట్ల క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలతో అలరించారు. **తాళ్లపూడి** మాంటి స్సోరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రాంగణంలో క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చ్యేఆరు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కరస్పాండెంట్ వివి.అనీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డైరెక్టర్ ఆశాఅనీష్, హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **దేవరపల్లి** భాష్యం స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.పేరయ్యనాయుడు మాట్లాడారు. విద్యార్థులు క్రిస్మస్ తాత, దేవదూతలు జ్ఞానులు తదితర వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **గోపాలపురం** బాపూజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించామని కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆటపాటలతో పిల్లలు క్రిస్మస్ సంబరాలు జరిపినట్లు తెలిపారు.



తాళ్లపూడి మాంటిస్సోరి పాఠశాలలో...



గోపాలపురం బాపూజీ ఇంగ్లీష్ మీడియ పాఠశాలలో...

శాశ్వత ఉచిత నేత్ర వైద్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రజలకి అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా లయన్ శ్రీ రాజేశ్వరి రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తాళ్లపూడిలో శాశ్వత ఉచిత నేత్ర వైద్య కేంద్రం ప్రారంభమైంది. తాళ్లపూడి లైయన్స్ క్లబ్ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, ప్రొఫెసర్ కె.సుబ్బారావు దీన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ప్రజలు అందరూ సేవలు నేత్ర పరీక్షలు చేయించుకోవచ్చని చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కొత్తపల్లి రవికుమార్ తెలిపారు. ట్రస్ట్ మేనేజర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అవసరమైన వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి నిడదవోలులోని తమ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి సురేంద్రకుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సింహాద్రి జనార్ధనరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పడాల కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని పిట్టల వేమవరంలో ఇటీవల మృతి చెందిన పడాల లక్ష్మి కుటుంబ సభ్యులు పడాల రామస్వామిరెడ్డిని టిడిపి నిడదవోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం సెక్రటరీ బొడ్డు రామాంజనేయులు, మండల అధ్యక్షులు అతికాల శ్రీను, మంగం రామారావు, సర్పంచ్ ఎం.చిన్నవెంకటరెడ్డి, పడాల చంద్రశేఖర్ రెడ్డి, గాదిరాజు గంగరాజు, సత్తి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గోపాలపురంలో జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - గోపాలపురం

నేడు గోపాలపురంలో జనసేన ఆత్మీయ సమావేశం జరుగనుంది. దీన్ని విజయవంతం చేయాలని జెఎస్‌పి నియోజకవర్గం నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపునిచ్చారు. శనివారం దొడ్డిగర్ల సువర్ణరాజు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం గోపాలపురం బస్టాండ్ సెంటర్లో జనసేన జెండాను జిల్లా నాయకులు కరటం సాయి ఆవిష్కరిస్తారని అన్నారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2: 30 గంటల నుండి 5 గంటల వరకు జనసేన ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలిపారు.

31లోగా ధాన్యం అమ్ముకోవాలి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో రైతులు ఈ నెల 31లోగా ధాన్యం అమ్ముకోవాలని వ్యవసాయాధికారి రాజేశ్వరి తెలిపారు. పౌర సరఫరా విభాగం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈనెల డిసెంబర్ 31తరువాత మూసివేస్తారని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. రబీ ఈ క్రాఫ్ నమోదు మొదలైందన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు రబీ ఈ క్రాప్ నమోదు, ఇకెవైసిలు 2023 జనవరి 31నాటికి పూర్తిచేయాలన్నారు.

విజయలక్ష్మి ఆరోగ్యం కోసం పూజలు

ప్రజాశక్తి - ధవళేశ్వరం

వైసిపి కేంద్ర కమిటీ సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి ఆరోగ్యం బాగుపడాలని స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ చైర్మన్ సాధనాల చంద్రశేఖర్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు విప్పర్తి రమణ, తలారి వరప్రసాద్, సరితాదేవి, శ్రీరంగం బాలరాజు, పేర్ల దుర్గాప్రసాద్, కోనా లక్ష్మణ, బర్రి కామేశ్వరరావు, పెన్నాడ లక్ష్మి, పట్టపగలు వెంకటలక్ష్మి, ఇంధనాల శ్రీను, మద్దాల దుర్గాప్రసాద్, తులసీరామ్, డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

చిన్నారి వైద్యం కోసం ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి- గోకవరం

తమ కుమారునికి వైద్యం కోసం సాయం అందించాలని గోకవరం డ్రైవర్స్ కాలనీకి చెందిన నక్క ప్రసాద్, రాజేశ్వరి దంపతులు ఎంపిపి సుంకర శ్రీవల్లి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబును శనివారం కలిశారు. తమ కుమారుడు జేషన్‌విన్నీ పుట్టినప్పటి నుంచి జీర్ణవ్యవస్థ సరిగా లేక బాధపడుతున్నాడని తెలిపారు. ఆహారం సరిగా అరగకపోవడంతో బ్రెయిన్ పాడవుతుందని తెలిపారు. మృత్యువుతో పోరాడుతున్న తమ చిన్నారని ఆదుకోవాలని వేడుకున్నారు. స్పందించిన వెంఎల్‌ఎ విజయవాడలో రెయిన్‌బో ఆసుపత్రిలో చిన్నారికి వైద్యం అందిస్తున్న వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి అరా తీశారు. వైద్యం నిమిత్తం ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని తెలిపారు.

యుటిఎఫ్ ఉండ్రాజవరం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

యుటిఎఫ్ మండల నూతన కమిటీ శనివారం ఎన్నికైంది. యుటిఎఫ్ మండల మహాసభ శనివారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.షరీఫ్ ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారని గౌరవాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. అధ్యక్షునిగా కె.వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా దువ్వాపు రామారావు అసోసియేట్ అధ్యక్షునిగా ఎస్.తాతారెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా ఎం.వెంకటలక్ష్మి, కోశాధికారిగా కె.రామకృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, పోస్టర్, పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ ఇవివిఎస్.ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఐ.రాంబాబు, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



నినదిస్తున్న నూతన కార్యవర్గం సభ్యులు

వైఎస్ఆర్ బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామానికి చెందిన టేకు శ్రీరాములు ఈ నెల 19న మతి చెందాడు. వైఎస్ఆర్ బీమా ఆసరా పథకంలో ఆ కుటుంబానికి రూ.2 లక్షలు మంజూరైంది. ఈ మేరకు మట్టి ఖర్చులు నిమిత్తం మంజూరైన రూ.10 వేలను శ్రీరాములు భార్యకి ఎంపిపి సుంకర శ్రీవల్లి శనివారం అందించారు. మిగిలిన రూ.1.90లక్షలు త్వరలోనే వస్తాయని ఎంపిపి తెలిపారు. ఇలాంటి పథకాలు పేదలకు భరోసాగా ఉంటాయన్నారు.

వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వైష్ణవ క్షేత్రాలకు రాజమహేంద్రవరం ఆర్‌టిసి డిపో నుంచి ప్రత్యేక ప్యాకేజీతో బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ షేక్ షబ్నం తెలిపారు. శ్రీరామ ఆంజనేయ తిరుమలేశ దర్శిని, మహిమాన్విత పుణ్యక్షేత్ర దర్శిని, నవజనార్ధన పారిజాతాల క్షేత్రదర్శిని, త్రైవైకుంఠ దర్శిని పేర్లతో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. దీన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీలు, ఆయాల పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట రూరల్ ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఒక అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు, 15 హెల్పర్ పోస్టులకు ఈనెల 31వ తేదీ లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సామర్లకోట రూరల్ సిడిపిఒ టిడిఆర్ పద్మావతి తెలిపారు. రూరల్ ప్రాజెక్టు పరిధిలోని నవర, చంద్రంపాలెం, వేట్లపాలెం, ఇంద్రపాలెం, నేమాం, పండూరు, తిమ్మాపురం, జీమామిడాడ, పెదపూడి, పైన, కుమారప్రియం, వలసపాకల ప్రాంతాల్లో అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. చంద్రంపాలెం, ఇంద్రపాలెం, పెదపూడి గ్రామాల్లో రెండేసి పోస్టులు మిగిలిన గ్రామాల్లో ఒకటి చొప్పున హెల్పర్ పోస్టు ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. తిమ్మాపురంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.


ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు గృహనిర్మాణాలు వేగవంతంగా చేపట్టాలని సామర్లకోట ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విప్పర్తి వీరసాయిబాబు ఆదేశించారు. శనివారం జి.మేడపాడులో జగనన్న కాలనీని ఎంపిడిఒ బృందం తనిఖీ చేశారు. తొలుత సచివాలయంలో హౌసింగ్ నిర్మాణాలపై సిబ్బందితో సమీక్షించారు. అనంతరం గృహ నిర్మాణాల తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఇంజినీర్ ఎం.వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోరంపూడి రంగా పాల్గొన్నారు.


వైసిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-రౌతులపూడి

ప్రజా సంక్షేమం. రాష్ట్రాభివృద్ధి వైసిపితోనే సాధ్యమని ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన రౌతులపూడి రెండో సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన నివాస స్థలాల పత్రాలను జెడ్‌పిటిసి జడ్పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వైస్ ఎంపిపిలు సూరెడ్డి తిరుమల రాయలు, వాసిరెడ్డి మంగ లక్ష్మి భాస్కర్ బాబు, వైసిపి మండల అధ్యక్షులు శ్రీను, సర్పంచ్ అర్జమ్మ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు



సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 87-88 పూర్వ విద్యార్థుల బ్యాచ్‌లో ఇటీవల విద్యుదాఘాతంతో మరణించిన మందారపు సుబ్రహ్మణ్యం కుటుంబానికి డైమండ్ గ్రూపు మిత్రులు రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సామర్లకోటలోని సుబ్రహ్మణ్యం కుమార్తెకు శనివారం నగదు అందించారు. ఈ కార్యక్రమంలో డైమండ్ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లే లేని వ్యక్తికి 8 కరెంటు మీటర్లని నోటీసు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జనవరి-2023 నుంచి పింఛను సొమ్మును పెంచడం మాటేమోగాని ప్రస్తుతం ఉన్న పింఛన్లను పలు రకాల కారణాలతో నిలుపుదల చేస్తున్నట్లు లబ్ధిదారులకు వార్డు, గ్రామ వాలంటీర్లు నోటీసులు అందచేస్తున్నారు. దీంతో లబ్ధిదారులకు పలు విచిత్రమైన అంశాలతో జారీ చేస్తున్న నోటీసులు చూసి షాకుల మీద షాకులకు లోనవుతున్నారు. విద్యుత్ వినియోగం 300 యూనిట్లు దాటిందని, మీ పేరున 1000 చదరపు అడుగులు ఇల్లు ఉందని, పలు ఆస్తి పన్నుల అసెస్‌మెంట్లు చెల్లిస్తున్నారని 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోతే మీ పింఛన్ శాశ్వతంగా రద్దు అవుతుందని


జారీ చేసిన నోటీసు

నోటీసుల్లో హెచ్చరిస్తున్నారు. దీంతో పింఛనుదారులు లబోదిబోమంటున్నారు. స్థానిక మున్సిపాలిటీలో డి.సత్యనారాయణ అనే పింఛన్ దారునికి ఏకంగా 8 విద్యుత్ సర్వీసులు ఉన్నాయని, నెలకు సహా నోటీసు ఇచ్చి 300 యూనిట్ల విద్యుత్ వినియోగం దాటిందని, తాత్కాలికంగా పింఛను ఆపామని, 15 రోజుల్లో వివరణ ఇవ్వకుండా పింఛను రద్దవుతుందని మున్సిపల్ కమిషనర్ నోటీసు ఇచ్చారు. తనకు సొంతిల్లు లేదని, తాను అద్దె ఇంటిలో ఉంటున్నానని సత్యనారాయణ ఆవేదవ్యక్తం చేశారు. సచివాలయానికి వెళితే 8 సర్వీసులకు మీ ఆధార్ నెంబర్ పొరపాటున సీడింగ్ అయ్యిందని, ఒక్కొ మీటరు నెంబరును డిలీట్ చేయించుకునేందుకు సచివాలయంలో రూ.35 చొప్పున చెల్లించాలని, చెల్లించాక సదరు రసీదును విద్యుత్‌కార్యాలయంలో చూపించాలని చెప్తారన్నారు. స్వంత ఇల్లు లేకపోయినా 8 కరెంట్ సర్వీసులు ఉన్నాయని నోటీసు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నిస్తున్నారు.

ప్రజలకు తాగునీరు అందించాలి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మండల ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించాలని పిఠాపురం మాజీ ఎంఎల్‌ఎ, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ఎస్‌విఎస్ఎన్.వర్మ కోరారు. శనివారం మండలంలోని కొమరగిరి, కుతుకుడుమిల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న కలవల దొడ్డి, పెద్ద కడవలదొడ్డి తదితర గ్రామాల్లో పర్యటించారు. సమస్యలపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు పలు సమస్యలను వర్మకు తెలిపారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ కొమరగిరి, కుతుకుడుమిల్లి పంచాయితీల్లో వెంకటరాయపురం, చిన్నకలవలదొడ్డి, పెద్ద కవలదొడ్డిలో తాగునీరు సమస్య విపరీతంగా పెరిగిందని. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.30 కోట్లతో జలసిరి పథకం ద్వారా నిధులు కేటాయించి, పిఠాపురంలో లోకేష్‌తో శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.


ఖాళీ బిందెలను చూపిస్తున్న ఎంఎల్‌సి వర్మ

నియోజకవర్గం మొత్తం ప్రతి ఇంటికి కుళాయి ఉండేలా అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. తక్షణమే ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేయాలని, ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానందరెడ్డి, బత్తుల చైతన్య రాజేష్, రాయుడు శ్రీరాములు, కుక్కల రామకృష్ణ, ఎంపిటిసి సన్నిబాబు, వీరబాబు, రాంబాబు, చిరంజీవి, సత్తిబాబు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు


8న సీపోర్ట్ ఆధ్వర్యంలో మారథాన్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జనవరి 8న కాకినాడ సీపోర్ట్ మారథాన్ 5వ ఎడిషన్ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సుధా కేశవరాజు కోరారు. కాకినాడ రన్నర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం జిఆర్టి గ్రాండ్ హోటల్లో విలేకరుల సమావేశంలో మారథాన్ గురించి వివరించారు. సుమారు ఐదేళ్ల నుంచి ఈ మారథాన్ నిర్వహిస్తున్నామని, ఈ మారథాన్‌లో శిశ, బాల్య క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆధునిక కాలంలో యాంత్రికంగా సాగే జీవితాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు పరుగు చాలా ముఖ్యమని సుధ తెలిపారు. కాకినాడ సీపోర్ట్ సిఒఒ ఎం.మురళీధర్ మాట్లాడుతూ కాకినాడలో 8న కాకినాడ ఎన్టీఆర్ బీచ్ పార్క్ వద్ద నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ వైడి రామారావు, నేచురల్ శ్రీనివాస్, జిఆర్‌టి జిఎం రాజేష్ అల్లూరి, డాక్టర్ రామకృష్ణ, స్పాన్సర్లు తదితరులు పాల్గొన్నారు. కోవిడ్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన నాలుగు రకాల టీ షర్టులను ఆవిష్కరించారు.

బాధిత కుటుంబాలకు బాసట

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

పలువురికి ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ శనివారం సాయం అందజేశారు. కోనపాపపేటకు చెందిన పక్షవాతంతో బాధపడుతున్న వాసిపల్లి శ్రీను ఇటీవల మృతి చెందిన ఎజ్జల బంగారి కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు బియ్యం బస్తాలు, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనకు తెలియపరచాలని ఆయన సూచించారు. ఆయన వెంట కారే మారయ్య, ఎర్రపల్లి దేవుడు, ఉమ్మడి అప్పారావు, తిత్తి ధనరాజు, చిన్న తదితరులు ఉన్నారు.

బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షునిగా రవిబాబు

ప్రజాశక్తి -రౌతులపూడి

సీమాంధ్ర బిసి సంక్షేమం ప్రత్తిపాడు నియోజకవర్గ గౌరవాధ్యక్షునిగా రౌతులపూడి గ్రామానికి చెందిన కర్రి రవిబాబు నియమితులయ్యారు. సీమాంధ్ర బిసి సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు రవిబాబు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ తరలింపుపై హర్షం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం పోతులూరు ఎంపియుపి పాఠశాలలో భయాందోళన గురి చేస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిఇ రత్నాలరావు, ఎడిఇ రాజశేఖర్, ఎఇ సుబ్రమణ్యం సిబ్బందితో వచ్చి ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే ప్రాంతానికి తరలించి గ్రామస్తుల మన్ననలను పొందారు.

కోటనందూరులో గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి-కోటనందూరు

కోటనందూరు ప్రజా వైద్యశాలలో శనివారం డాక్టర్ వైవి.రావు, విజయవాడ ఉషా కార్డియాక్ సెంటర్ వైద్య బృందం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపిపి ఎల్.శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. కోటనందూరు, నాతవరం, తుని మండలాలకు చెందిన 80 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రామ్ నాయుడు, వైస్ ఎంపిపి కె.రమణమ్మ కృష్ణ, సర్పంచ్ జి.శివలక్ష్మీ దొరబాబు, విద్యా కమిటీ చైర్మన్ ఉల్లూరి శ్రీను పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దౌర్జన్యం చేశారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలివి.. అమలాపురం రూరల్ మండలం సమనస కు చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ కాశి సత్యానందం శుక్రవారం రాత్రి ఎస్.యానాంలో ఆయిల్ అన్ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్నాడు. అయితే చల్లపల్లి మెయిన్ రోడ్ లో అదే గ్రామానికి చెందిన దంగేటి నాగ బాబు రోడ్డుపై అడ్డుగా ఉండడంతో హారన్ వేశాడు. దీంతో ఆగ్రహించిన నాగబాబు సత్యానందంను లారీ క్యాబిన్ లో నుంచి కిందకు లాగడంతో గాయపడ్డాడు. సత్యానందం అమలాపురంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు నాగబాబుపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సంఘటన జరిగిన అనంతరం చల్లపల్లి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగజేసిన 25 మంది ఆందోళనకారులపై కేసు నమోదైంది.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

ప్రజాశక్తి -గోపాలపురం

ఒక వ్యక్తి కోల్పోయిన ఉద్యోగం తిరిగి ఇప్పించడంలో సహకరించడం లేదనే కోపంతో సహకరించని వ్యక్తిపై దాడికి పాల్పడిన సంఘటన గోపాలపురంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపిన వివరాలివి. భీమోలుకు చెందిన బి. నరసింహా రావు గోపాలపురం సమీపంలో ఉన్న ఓ బీరు ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసేవాడు. పలు కారణాలతో నరసింహా రావును కంపెనీ యాజమాన్యం విధుల నుంచి తప్పించింది. గోపాలపురానికి చెందిన ఎండపల్లి శ్రీనివాసబాబు ఫ్యాక్టరీలో గుత్తేదారునిగా వ్యవహరిస్తున్నాడు. శ్రీని వాసును ఉద్యోగం కోల్పోయిన నరసింహా రావు తొలగించిన తన ఉద్యోగాన్ని మరల ఇప్పించాలంటూ పలుమార్లు అభ్యర్థించాడు. తనకు ఉద్యోగం ఇప్పించ లేదన్న కోపంతో శనివారం ఉదయం శ్రీనివాస్ ఇంటిలో కి చొరబడి అతని కంట్లో కారం చల్లి, పెట్రోల్‌ను శ్రీనివాస్ కారుపై పోసి నిప్పు పెట్టాడు. నరసింహారావు తనను తీవ్ర దుర్భాష లాడుతూ బెదిరించినట్లు బాధితుడు ఎండపల్లి శ్రీనివాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

కలప స్వాధీనం.. వాహనం సీజ్

ప్రజాశక్తి -గోపాలపురం

వాదాలకుంట సమీపంలో 550 వెదురు కర్రలతో బొలెరో వాహనంపై అక్రమంగా రవాణా చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాన్ని అదుపులోకి తీసుకొన్నట్లు ఫారెస్ట్ రేంజర్ సత్యనారాయణ తెలిపారు. కలప సుమారు రూ.56 వేల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. సీజ్ చేసిన వాహనాన్ని, కలపను రాజమహేంద్రవరం ఫారెస్ట్ ఆఫీసుకు తరలించినటు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిహెచ్. శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. కార్తీక్ ఉన్నారు.

పథకాలతో అన్ని వర్గాలకూ మేలు


ప్రజాశక్తి-ఐ.పోలవరం


గడప..గడపకూ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ

వైసిపి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. శనివారం టి.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ సెంటర్ నుండి ఉద్దిశవారిమెరక 6వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సి ఎం జగన్ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోరుకొండ సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు పిన్నమరాజు వెంకట పతిరాజు, మండల బిసి సెల్ అధ్యక్షులు దొమ్మేటి దుర్గాప్రసాద్, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు మోర్త చిన్నా, లీగల్ సెల్ మండల అధ్యక్షులు రేవు యజ్ఞశ్రీ, సొసైటీ అధ్యక్షులు వడ్డి సత్యనారాయణ, సర్పంచ్ పండు నళిని, ఎంపిటిసి సభ్యురాలు సుమలత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **మామిడికుదురు** మామిడికుదురులో శనివారం గడప.. గడపకూ మన ప్రభుత్వం కార్య క్రమంలో రాజోలు ఎమ్ఎల్ఎ రాపాక వరప్రసాద్ పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడతు అర్హులందరికీ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కె.ఆదిత్య, ఎమ్‌పిటిసి సభ్యులు వి.తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

ప్రజాశక్తి - ఆలమూరు


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్ విప్లవాత్మక చర్యలు చేపడుతున్నారని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ కొనియాడారు. చెముడులంక ఎస్‌టిఎస్‌ఎన్‌ఎం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంకర శ్రీనివాస్ తో కలసి ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ పర్సన్ అడబాల వీర్రాజు, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, వార్డు సభ్యులు, హెచ్‌ఎం ఏడిద నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, నాయకులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభించాలని రిలే దీక్ష

ప్రజాశక్తి- మండపేట

పట్టణంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించాలని పలువురు క్రైస్తవులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో క్రైస్తవుల కోసం నియోజకవర్గంలో కపిలేశ్వరపురం, రాయవరం, మండపేట మండలాలతో పాటు మండపేట పట్టణంలోను రూ.2 కోట్లతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ నాలుగు చోట్ల కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. 2019 ఎన్నికలు రావడంతో వాటిని ప్రారంభించలేదన్నారు. పట్టణంలో రూ.కోటి తో నిర్మించిన భవనాన్ని వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడిచినా నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై తాను సెప్టెంబర్, డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కు సమస్యను వివరించిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు.


కార్మికులకు దుస్తులు అందజేస్తున్న వీరమణి, ప్రసాద్

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -మండపేట

ఇప్పనపాడు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్, దుస్తులను గ్రామ సర్పంచ్ కుంచె వీరమణి, ఉప సర్పంచ్ కుంచె దుర్గాప్రసాద్ లు శనివారం పంపిణీ చేశారు. ఈవారు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివారు. చెత్తను కార్మికులకు అందించడంలో గ్రామ ప్రజలు సహకరించాలని వారు కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారావు, జూనియర్ అసిస్టెంట్ పద్మ, శానిటరీ సూపర్‌వైజర్ మగ్గం రాంబాబు, పారిశుధ్య కార్మికులు అనంతారపు రాజు, ఇంజె యాకోబు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళలకు ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనిమడికిలో సర్పంచ్ ఉంద్రాజపు లక్ష్మి మౌనిక అన్నారు. వైఎస్ఆర్ క్రాంతి పథం మహిళా సాధికార సంస్థకు చెందిన ఆలమూరు ఎపిఎం ఎం.ధనరాజు ఆదేశాల మేరకు స్థానిక విఒఏల ఆధ్వర్యంలో మడికిలో సర్పంచ్‌కు శనివారం రుణమాఫీ అర్హత జాబితాను అందజేసి నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ జాబితాను పరిశీలించుకుని అర్హత గల వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని స్థానిక విఒఏలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో యానిమేటర్లు సిహెచ్.హర్షవర్ధని, కె.సత్యవేణి, సిహెచ్.దుర్గాదేవి, ఎం.గన్నమ్మ, సిహెచ్.లక్ష్మీపార్వతి, డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

చెముడులంకలో కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో హూస్సేన్ ఐ హాస్పిటల్ రావులపాలెం వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అలాగే రాజమహేంద్రవరం డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ద్వారా రూ. 1200 విలువచేసే లేజర్ చెకింగ్స్ ఉచితంగా చేస్తారన్నారు. అందులో చికిత్స అవసరం అయిన వారికి సబ్సిడీ ద్వారా లేజర్ ఆపరేషన్ చేస్తారన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ తమ్మన, డాక్టర్ నాజ్మీన్, హాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, దొండపాటి చంటి, అడబాల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో అన్న సమారాధన

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఓడల రేవు ఆంజనేయస్వామి ఆలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన జరిగింది. స్వామి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ భారీ అన్న సమారాధనకు ప్రజలు తరలివచ్చారు.

గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో బుర్రకథ

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్లో గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం బుర్రకథ ప్రదర్శన ఇందులో భాగంగా బుర్రకథ నిర్వాహకులు గొర్రెల రాము, కృష్ణ సోదరులు మహాభారతంలో ఉత్తర కళ్యాణం ఘట్టాన్ని వివరించారు. అలాగే గేల్ ఏర్పాటు చేసిన సహజవాయువు పైప్‌లైన్ల వాటి రక్షణకు అమర్చిన వాల్వులు, వివిధ యంత్రాలు, హెచ్చరిక బోర్డులు, చిహ్నాలను సూచించే స్తంభాలు వంటి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఇందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక సేవలు వినోదాత్మకంగా, విజ్ఞానంగా వారు బుర్రకథ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, ఇంచార్జ్ హెచ్ఎం రాజు, ఉపాధ్యాయులు ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

బోడసకుర్రులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రులో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కా కామేష్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణం వెనక గోడౌన్లో ఒకసారిగా మంటలు వ్యాపించాయి. వెంటనే పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ప్రమాదంలతో కిరాణా షాప్‌కు సంబంధించి నిల్వ ఉంచిన మిరప బస్తాలు, డొక్క తాళ్లు ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. అగ్ని మాపక సిబ్బంది.వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెండు నెలల క్రితం ప్రస్తుత దుకాణ యజమానికి చెందిన గొడౌన్లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాను పోలీసులు సీజ్ చేశారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మండపేట

ప్రజల నుంచి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో చర్యలు చేపట్టాలని, స్పందన రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుడ్ గవర్నెన్స్ పై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే స్పందన కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనాలన్నారు. ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి విఎన్.ప్రసాద్, మండలంలోని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **ఆలమూరు** మండల పరిషత్ కార్యాలయంలో గుడ్ గవర్నెన్స్ పై కార్యదర్శులకు ఎఎన్ఎం లకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.సుమలత, మండల పరిషత్ ఎఒ వి.రామ స్వరూప్ లు మాట్లాడుతూ వత్తిలో ప్రణాళికలు రూపొందించుకుని



మండపేటలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ఖచ్చితంగా పాటించుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ నిజమైన లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని వారి అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో ఎపిఎం ధనరాజు, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, పెద్దపళ్ల పిహెచ్‌సి వైద్యులు పి.భవాని శంకర్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేనతోనే రైతుల సంక్షేమం : పితాని

ప్రజాశక్తి - తాళ్లరేవు


రైతులను సన్మానిస్తున్న జనసేననేత పితాని బాలకృష్ణ

జనసేనతోనే రైతు సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జార్జిపేటలో ఆ పార్టీ మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏ అధికారం లేకపోయినా రాష్ట్రంలోని కౌలు రైతులకు రూ.30 కోట్ల కష్టార్జితాన్ని ఇచ్చిన మహా నేత పవన్ కళ్యాణ్ అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నడూ చూడని విధంగా రైతు కష్టాలు పడుతున్నాడన్నారు. రైతు పక్షపాతిగా ఉన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు అందరూ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పితాని దృష్టికి తీసుకొచ్చారు. ఆ అంశాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక రైతులు గుత్తుల చిన్నయ్య, పిల్లి సత్యనారాయణ, కనకాల వెంకటేశ్వరరావు, చిట్టూరి మహేష్, శీలం కృష్ణమూర్తిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల జయలక్ష్మి, వీళ్ల వీర, టేకుమూడి త్రిమూర్తులు, రాయుడు గోవిందు, సలాది శ్రీనివాస్, కర్నీడి నాని, గెద్దాడ శ్రీనివాస్, వినుకొండ నాగేంద్ర, ఎ.రవి తదితరులు పాల్గొన్నారు.